

# సత్యం వధ!

కమలాకాంత్

డబుల్ డెక్కర్‌లో కూర్చుని దిక్కులు చూస్తున్న సత్యం ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు.

ఉలిక్కిపడి యిప్పుడెలాగనుకున్నాడు.

తను ఎంతవరకు వచ్చిందీ తెలుసుకుందామని యిటూ అటూ తేరిపారజూచాడు.. పక్క చాటునుండి నౌబత్‌పహాడ్ తళుక్కుమంది. తనను చూసి నవ్వుతోంది అనుకున్నాడు సత్యం.

ప్రొద్దున మొదలూ హైదరాబాద్ రోడ్లన్నీ కాళ్లరిగేలా తిరిగి ఐదోపారం కంపు గొంతుకి పట్టించుకున్నాడు. జ్వరం వచ్చేటట్లున్నది. మనస్సు చికాకుగా వుంది.

దీనికంతకూ కారణం సీత— నిజంగా సీతే అనుకున్నాడు సత్యం... సీత వల్లనే యీగా తిరుగుడు, మతి కూడ పోతోంది.

కోఠీలో 'బస్' ఎక్కాల్సింది. రహత్ మహల్ పోవాల్సింది. సత్యం యిల్లు అక్కడే. కాని 'ఏయిట్' ఎక్కిన పదినిముషాలకు గాని తను మరో బస్సు ఎక్కానని తెలుసుకోలేక పోయాడు.

కుదుపుతో పబ్లిక్ గార్డెన్స్ స్టేజిముందు ఆగింది బస్సు. హుషారుమంటూ దిగాడు. చుట్టూ చూశాడు. చౌరాస్తా నిర్మానుష్యంగా వుంది. కార్లు మాత్రం తిరుగుతూనే వున్నయ్. స్టేజీలో తను తప్ప మరెవరూ దిగలేదు.

జేబు చూసుకున్నాడు. అయిదు పైసలున్నయ్. అయిదుపైసలకు బస్సుటిక్కెట్టు ఏ తలమాసినవాడూ యివ్వడు. యింటిదాకా నడిచి తోవ వచ్చి సోడా తాగుదామన్నా * * ఏడు పైసలు.

కాలిబాట వెంబడి సవరించుకుంటూ పది బారలు నడిచాడు.. గార్డెన్‌గేటు దగ్గర ఒక బక్కపల్చటి మనిషి తననే చూస్తున్నాడు. సత్యం చూడగానే అతను లోనికి పోసాగాడు. అతను నల్లటి ప్యాంటు మీద తెల్ల టెరిలిన్ షర్టు టక్ చేసాడు. కాలికి అంబాసిడర్—సుఖంగా, మెత్తగా నడుస్తున్నాడు.

ఆలోచించకుండా బస్సు ఎక్కినట్టే— వుద్దేశ్యరహితంగా సత్యం కూడా లోనికి వెళ్లాడు. పగలల్లా తిరిగి తిరిగి, అతని బుర్ర ఏమీ పని చేయడంలేదు.

తోవల అక్కడక్కడా లైట్లు వెలుగుతూనే వున్నయ్. జనంలేరు. ఆదివారం సాయంత్రమైతే గుంపులు గుంపులుగా వుంటారు. ఆనాడు ఆదివారం కాదేమో. ఏవారమో కూడ మరచిపోయాడు సత్యం.

ఆ వ్యక్తి హెల్తుమ్యూజియం ముందు లాన్సులో నడిచాడు. అక్కడక్కడ వెల్తురు మరకలు.

అవ్యక్తి మళ్ళీ వెనుదిరిగి చూశాడు.

సత్యం యాంత్రికంగా ముందుకు ఒక అడుగు వేశాడు.. తర్వాత శిలావతుగా ఆగిపోయాడు. ఆవ్యక్తి అసహనస్తకమూ కథ చెప్తున్నాడు. సణుక్కుంటూనే షర్ట్ గుండీలు తీసి కుడిచేతిని లోనికి పోనిచ్చాడు. కాళ్ళు తడబడుతున్నయ్.. వెనక్కు వొరిగి పోతున్నాడు.

సత్యం నిశ్చేష్టుడై నిలబడిపోయాడు. 'అరే—ఏమిటండి..' యింకా ఏదో అనబోయాడు. ఆవ్యక్తి పడిపోయాడు.. సత్యం కొస్త జంకాడు.. అంతా ఆశ్చర్యంగా వుంది. తుప్పు దోవన ఒకు రావడం.. అనుకోని యీ సంఘటన.. యిప్పటివరకు బాగానే వున్న మనిషి వున్నట్లుండి పడిపోవడం.. సత్యం కొస్త జంకాడు.. చుట్టూ కలయజూశాడు. ఎవ్వరూలేరు.. నౌబత్ పహాడ్ మాత్రం యింకా నవ్వుతూనే వుంది.

రాంపల్లి ఎక్స్‌ప్రెస్‌లో గూడ్సుబండి గుండెలసిసేలా కూత వేసింది. సత్యం తత్తరపడ్డాడు. తర్వాత భయపడ్డందుకు నవ్వుకున్నాడు. వీపు రాసుకున్నాడు.

పాపం.. ఏమయిందో అని ఆవ్యక్తి మీదకు వంగి చూశాడు. శ్వాస ఆడటం లేదు. చేతినాడి చూశాడు. ఎక్కడో అందలేదు. కదిలించి చూశాడు.. ఎలా కదిలిస్తే అలా ఒరిగిపోతున్నాడు.

[illegible]
అన్నీ గమనించాడు సత్యం.. గుండెలు పిప్పి చొక్కా లోపల చేయి పెట్టాడు.. అతను పడిపోవడానికి కారణం అక్కడేమయినా దొరుకుతుందేమోనని చేయి పెట్టాడు సత్యం..గట్టిగా తగిలింది.. ఆశ్చర్యపోయాడు. బనీనుకు జేబు వుంది. జేబులోని వస్తువును పైకి తీశాడు. అది పర్సు.. జిప్ లాగాడు కాయితాలున్నాయ్. కొద్దిగా నిలకుండి తప్పుకుని వెనుతిరుకు పట్టి చూశాడు, సత్యం చేతులు వణికినై.. నోట్లు.. పది రూపాయల నోట్లు.. బొత్తి వుంది. ఎన్ని వున్నయ్యో!...

సత్యం క్షణం తను ఎందుకు వచ్చిందీ మరచిపోయాడు. ఎవరనేకో ఖాళీజేబులు తడుముకున్నాడు. కుడిచేతో పర్సును నిమిరాడు. అడుగు ముందుకు వేసి వొంగి అతని ముఖంలోకి చూశాడు. అతనికేమీగా పట్టనట్టు నిర్వికారంగా పడివున్నాడు. అను మానంగా కదిలించిచూశాడు. నిశ్చయంగా అతను చనిపోయాడు.

యిహ ఆ పర్సు అతనికి అవసరంరాదు. లోకంతో అన్నిబంధాలు తెంచుకుపోయిన అతనికి యీచిన్న పర్సు ఎందుకులే అను కున్నాడు సత్యం. అటూ యిటూ చూసి పర్సును పైజాకెట్ జేబులో వేశాడు. ఆఖరి సారి అప్పటు అతని ముఖాన్ని పరీక్షించి చూశాడు. అతను నిర్భావనగా లేక నిశ్చ లంగా నిద్రిస్తున్నాడు. చాలా నాజూగ్గా వున్నాడు. సత్యానికి జాలి వేసింది. వెంటనే భయమూ కలిగింది. గబగబా రోడ్డు క్రాస్ చేసి నడిచాడు. ఎవరో నెట్టుతున్నట్టు గబగబా స్టేషన్ దగ్గరకు వెళ్ళాడు. నిర్మాను ష్యంగా వుంది.

చీకట్లో చెట్ల సందుల్లోంచి 'నౌబత్' ఆకాశంతో అప్పరస్పర్శకంలా వెలుగుతోంది. బస్సు ఎంతకీ రాదు.

సత్యానికి మళ్ళీ చచ్చిన మనిషి జ్ఞాపక మొచ్చాడు. వెనుక ఎవరో తన్నాడినట్టు యుంది. తత్తరపడి వెనుదిరిగి చూశాడు. ఎండు ఆకు గాలికి పరిగెత్తుతోంది.. నాం పల్లి గూడ్సు గోండ్రుమంది.

ఛీ! బస్సు ఎంతకీ రాదు అనుకున్నాడు... స్థిమితం లేక పురిక్కిపడుతూనే నాంపల్లి స్టేషన్ వరకూ నడిచాడు.. జేబు మీద చేయి వేశాడు. పర్సు భద్రంగానే వుంది.

నాసేపటికి బస్సు వచ్చింది. కోఠి చేరాడు. [illegible] తిరిగి వచ్చాడు. ఎందుకు పోయినట్టు— ఎందుకు వచ్చినట్టు.. జేబులో చేయివేశాడు. కార్యకారణ సంబంధం అంటే యిదేనేమో. ఈ పర్సు కోసమే అంత దూరం పోయాగా నేమో అనుకున్నాడు. రహత్ మహల్ చేరాడు. ఆలోచిస్తున్నాడు.. బస్సు వచ్చింది. ఆలోచిస్తూనే బస్సు ఎక్కాడు. బస్సు ఖాళీగా వుంది. ఎవరూ కూర్చొని సీటు ఒంటరిగా కూర్చున్నాడు బయటకు చూస్తూ. సీత ఎదురు చూస్తూ వుంటుంది.

బస్సు రొదతో గతం మళ్ళీ తిరిగింది

హైదరాబాద్ వచ్చి నాలుగునెల లయింది.. హైదరాబాద్‌లో వుద్యోగాలు కుప్పలుగా వున్నయ్యనుకున్నాడు సత్యం.. సత్యం తల్లి చిన్నప్పుడే చనిపోయింది. స్కూలు ఫైనలుకు వుద్యోగం రాకుండానే వినకుండా పెళ్ళిచేసి తండ్రి కూడా పోయాడు.

కొన్నాళ్ళు మామగారింట్లోనే వున్నాడు. తనకే వాళ్ళింట్లో మోహం మొత్తిందో, లేక వాళ్ళకే తనంటే మోహం మొత్తిందో కాని అక్కడ వుండలేక వచ్చేశాడు సత్యం. పరభాగ్యోపజీవి వృత్తులున్నాడు అనుకున్నాడు. స్వతంత్రేచ్ఛ కలిగించేది, వుద్యోగం కోసం నానాపాట్లు పడవలసి వచ్చింది. చివరికి బెజవాడలోనే ఒక ప్రవేటు కంపెనీలో చేరాడు. సీత కూడా అతనితోనే వచ్చేసింది.

స్వతంత్రేచ్ఛ అవసరంగా వున్నంతవరకూ ఏ గొడవా రాదు. అవసరంతో పెట్టినే అన్నీ యిబ్బందులు.. అందులో యింట్లో కలిగిన స్వతంత్రేచ్ఛ వుద్యోగంలో కూడ కలిగింది సత్యానికి. ప్రభుత్వోద్యోగంలో కూడా బానిస బతుకులు తప్పని యీ కాలంలో ప్రవేటు కంపెనీలో ఎవడూ స్వతంత్ర భావాలతో మనలేడు. అక్కడ అదే జరిగింది. మానేజరుకి సత్యానికి పడ లేదు. మానేజరు నిరంకుశత్వానికి దాసోహ మనలేదు సత్యం. తీసేస్తున్నాడు.

'ఆ మాత్రానికి నువ్వు తీయటం లేమిటి? నేనే వెళ్తాను' అని అన్నాడు సత్యం అంతే.. వచ్చేశాడు.

అలాగే రెండుమూడు చోట్ల జరిగింది. ఎందుకోనా అతుకలేక పోయాడు సత్యం. తర్వాత ఎక్కడా వుద్యోగం దొరకడంలేదు. బెజవాడ అంటే విసుగేసిపోయింది.

హైదరాబాద్‌లో ప్రయత్నం చేద్దామను కున్నాడు. పాత వుద్యోగపు బాకీ వసూలు చేసుకుని సీతతో హైదరాబాద్ వచ్చేశా బతుక్కి తన భారం. తనకి సీత భా భారమైనా తనతోనే వుంటానంటుంది సీ

రహత్ మహల్‌లో ఒక గుయ్యా లాంటి గది తీసుకుని వుంటున్నారు. హోటలు రూపాయలు అద్దె. ఎంత దబ బస్సులకి చాలడంలేదు. వచ్చి నాలుగునె యింది. వచ్చిన నెలకు తెచ్చిన డబ్బు అం పోయింది. యీ మూడు నెలలూ గొలుసు తన గడియారమూ అమ్ముకున్నా యింటి అద్దె మూడు నెల్లది బాకీ పడిన.. బాకీలు తేలారు.

ప్రతిరోజూ తెల్లవారగానే వుద్యో చూసుకురమ్మని పంపుతుంది.. నాలు నెలల నుంచీ అదే తంతు.. కాళ్ళ బలపా కట్టినట్టు తిరిగాడు. కాని ఎవడికీపట్ట తన సంగతి.

పగలల్లా ఎండలో కాళ్ళీడ్చుకుంటూ ప్రతివారిని దేబిరించడం, నిరాశను కాం ఎక్కువ చేసుకుని తిరిగి రావడం రానురా యిలా తిరగాలని కూడ అనిపించడం లే

కండక్టర్ 'రహత్ మహల్ కోయీహై' అన్నాడు. అతనికంత పనిచేస్తూ.

ప్యాసింజర్ జనం బాగానే వున్నారు. సత్య దిగుతుంటే గుంపులో ఎవరో "చోర్ పకడో..పకడో.." అన్నారు. సత్యం అది పట్టాడు. అన్నది తననే అనుకున్నాడ లోపల చిరాకుపడం ప్రారంభమయిం యింతలో ఎవర్నో పట్టుకున్నారు.

'బహుత్ బద్మాష్‌హై —మారో ఇస్కో అంటున్నాడొక పెద్దమనిషి.

"ఏరేవో దిక్కులు చూస్తూ ఎక్క తారు. యీ వెధవలతో జాగర్తగా వుం లండీ బాబూ.' కండక్టర్ అంటున్నాడ సత్యానికి కొంత దడ తగ్గింది. జేబు తడుముకొన్నాడు. పర్సు భద్రంగానే వుం పుడిపే హోటలు పక్క గొందిలో పడి యిం చేరుకున్నాడు.

తలుపు కొట్టగానే సీత తలుపు తె చింది. సీత మేలుకొనే వుంది. వుద్యోగ దొరికి వుంటుందని సీత అనుకోలేద నాలుగు నెలల నుంచీ భర్త పడిన ప్రయ నతో చివరికి నిస్పృహ, నిరాశ పేరు పోయినై. యివాళ ఏమయిందని కూ అడగలేదు సీత.

యిద్దరూ నాలుగు పిడచలు తిన్నారు పడుకోబోయే ముందు నోట్లు చూసి



ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.




రీటో కంపెని, మద్రాసు 1.
R-22.76

## పుస్తకములు

5 పుస్తకముల పెట్టె రు. 5-50.
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS,
WAT-7) .Beat No. 13, Aligarh

## 3 నెలలు ఉచిత బహుమతి.



అందమైన స్త్రీలకు మిక్కిలి నూతనమైన ఆకర్షణీయ మైన డిజైనులలో రంగులలో సరిక్రొత్త కాశ్మీర్ ఆర్ట్ చీరెలు వచ్చివున్నవి. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డీలక్స్-చీరె రు. 11/- 2 కి రు.20/- 3కి రు.28/- 4కు రు.36/- రెండు లేక అంతకు పైచీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్సిల్ ద్వారా పంపబడును.
ARVIND AGENCIES (WAPT-22)
P. B. 1408, Delhi-6.

# సత్యాదపథ

చాయి. సీత చకితురాలయింది. ఆమె కళ్ళు మెరిసినై.

'అమ్మో యింత డబ్బే—ఎక్కడిది?', ఆశ్చర్యమంతా బయటపెట్టింది.

యిలాంటి ప్రశ్న వస్తుందని అనుకో లేదు సత్యం. క్షణం జంకాడు. తర్వాత అన్నాడు. 'బెజవాడ వుద్యోగానిది బాకీ రావలసి వుంది. యివాళ వచ్చింది.'

'ఎంత?'

'లెక్కపెట్టు.. నీకే తెలుస్తుంది.' సత్యానికి అది ఎంత మొత్తమో తెలియదు. గుడ్డిగా వేటుగా చెబితే గురి తప్పవచ్చు. అందుకే అలాగన్నాడు.

సీత లెక్కపెట్టింది. వెరసి మూడు వందల తొమ్మిది చిల్లర వున్నాయి. అదే చెప్పింది.

'అంతే' అన్నాడు సత్యం వచ్చీరాని నవ్వు నవ్వుతూ.

దానిని జాగ్రత్తగా మడతబెట్టి పెట్టెలో పెట్టింది.

వచ్చింది—'యింటి అద్దె మూడునెల లది, చిల్లర కొట్టువాడికి వంద, చిల్లర బాకీలు రేపు తీర్చేద్దాం.. ఎలాగా అను కున్నాను.. బతికాం.. హమ్మయ్య' అన్నది. సీత—తృప్తినంతా ముఖంలో కనబరుస్తూ.

'సీత వట్టి పిచ్చిది. పాపం! అనుకున్నాడు సత్యం పడుకున్నాక. సత్యానికి నిద్రపట్టు లేదు. చెట్లు నీడలో యువకుడి శవం కళ్ళలో మెదులుతోంది. నిద్రపోదామని శతవిధాల ప్రయత్నించాడు. తెల్లవారు ఝామున కాస్త నిద్రపట్టింది.. అదీ కలత నిద్ర. అందులో పిచ్చికల. శవం లేచి వచ్చి నా పర్సు నాకియ్యమంటున్నది. గాబరగా లేచి కూర్చున్నాడు సత్యం పక్క మీద. సీతక్కూడా మెలకువ వచ్చింది. 'ఏమి టండీ' అన్నది. 'ప్చ్ ఏమీలేదు' అన్నాడు. సీత పడుకుంది.. సత్యానికి యిహ నిద్ర పట్టలేదు.

తెల్లవారింది. తిరిగి రోజులానే అన్వే షణకు బయలుదేరుదా మనుకున్నాడు. ఎందుకో పర్సు చూద్దామనిపించింది. ఖాళీ పర్సు తెరిచాడు. రెండు చిన్న కార్డులున్నయ్ అందులో. ఏమిటా అని చదివాడు.

ఒకటి—'శిఖామణి లీడరు. హైదర్ నగర్, సికింద్రాబాద్' అని వుంది..అయితే లీడర్ అన్నమాట. పోటీకి కుర్రాడు వృద్ధిలోకి రావలసిన వాడు. కడుపులో దేవినట్లయింది.

మరో కార్డు.. చదివాడు.

'యీయన పేరు శిఖామణి.. తరచు ఫిట్సు వచ్చిపడిపోతుంటారు. ఎవరయినా వీరిని ఆ పరిస్థితిలో చూస్తే వీరి కుటుంబ వైద్యుడు డా. వి. యస్. మల్హోత్రా, కమలాభవన్—కింగ్స్‌వే, సికింద్రాబాద్—ఫోన్ 74376కు ఫోన్‌చేసి తెలుప ప్రార్థన' అని వ్రాసి వుంది.

సత్యం వులిక్కిపడ్డాడు. కాస్త గాబరాగా కూడ వున్నాడు. అయితే ఆ యువకుడికి ఫిట్లన్నమాట... నిజంగా చనిపోలేదన్న మాట. మరి అతను లేచాడో లేదో.. సత్యానికి తిప్పినట్లయింది.

వెంటనే వెళ్ళాలి... అతను యింకా అక్కడే పడివున్నాడేమో చూడాలి.

బయలుదేరే ముందు సీతను పదిరూపా యలు యివ్వమన్నాడు. 'యిలా అతి- ఖర్చులైతే వరకూ నిద్ర పట్టదు' అన్నది సీత.

'కావలె పని వుంది. యివ్వు' అన్నాడు చిరాకుగా. అతని మనసంతా దేవినట్లుగా వుంది. కాస్త విసుగుకూడా భరించలేనట్లుగా వున్నాడు.

మారు చెప్పకుండా పది రూపాయలు తెచ్చి యిచ్చింది సీత.

గార్డెన్సుకు వెళ్ళాడు. గుండె పట్టింది. ఏమైనా గలభా జరుగుతున్నదేమోనని దూరం నుండే చూచాడు. రాత్రి ఆ సంఘటన జరిగిన చోట యిద్దరు పోలీసులు వున్నారు.

అలా వెళ్తున్నట్లు వెళ్ళి.. 'ఏమయిం దండీ' అన్నాడు. పోలీసులు గుచ్చి గుచ్చి చూసారు. 'యిక్కడ ఒక మనిషి శవం దొరికింది. నీకు ఏమయినా తెలుసా?' అన్నాడు ఒకడు.

సత్యం కలవరపడ్డాడు. నిలదొక్కుకుని 'అబ్బే నాకేం తెలియదు. వూరికే అడిగా' నన్నాడు. గబగబా రెండో గేటు నుండి బయటపడ్డాడు. గాంధీభవన్ వరకూ వెళ్ళాడు. అతనికి ఏమీ తోచడంలేదు. పోలీసు వాళ్ళకు ఎలా తెలుస్తుంది ఆ యువ కుడు చనిపోలేదని?

మలుపులో ఒక యిరానీ హోటలుంది. ఫోను అడిగి తీసుకున్నాడు.

పోలీసుస్టేషన్ తీసుకున్నాడు. ఎవరో. 'కోన్ హై' అన్నారు.

'మీకు గార్డెన్స్‌లో దొరికినది శవం కాదు' అన్నాడు సత్యం. డయాఫ్రమ్ పగిలేటట్లు నవ్వాడు అవతల మనిషి.

'మరి ఏమిటి?' అన్నాడు అతనే.

'అతనికి మూర్ఛరోగం.. మూర్ఛవచ్చి పడిపోయాడు. చనిపోలేదు.'

'నువ్వెవరు?'

సత్యం చిరాకుపడ్డాడు. వీళ్ళు తన వెంబడి కూడా పడ్డారు. జవాబు యివ్వ లేదు.

'నువ్వెవరవయ్యా!'

'సరేలెండి..' అని చిరాకుగా పెట్టేశాడు.

మల్హోత్రాకు ఫోన్‌చేస్తే...? మంచి వూహ తట్టింది. రింగ్ చేశాడు. ఎవరిదో స్త్రీ కంఠం వినబడింది.

'మల్హోత్రా గారున్నారా?'

'లేరు. పనిమీద బొంబాయి వెళ్ళారు'

'ఎప్పుడొస్తారు, యీరోజా...'

'రారండి.. వారం వరకూ..'

మంచిది అంటూ పెట్టాడు. సత్యానికి అస్థిమితత ఎక్కువైంది. పొరపాటున మూర్ఛరోగం మనిషిని తీసికెళ్ళి, పోస్టుమార్టమ్ చేస్తారు. ఎలాగయినా పోలీసు వాళ్ళకు, తెలియజేయాలి.

వుండలేకపోతున్నాడు. సత్యం చెబితే ప్రపంచం నమ్మదంటాడు. పాపం మనిషిని అన్యాయంగా చీల్చి చంపుతారు.

ఎవరో వెంబడిస్తున్నట్లు గబగబా, స్టేషన్‌కి వెళ్ళాడు సత్యం.

హడావుడిగా వుంది అక్కడ.

యస్. ఐ. దగ్గరకు వెళ్ళి 'యిప్పుడు మీకు ఫోను చేశాను..' అన్నాడు.

'అలాగా.. కూర్చోండి' అన్నాడతను.

'అదే.. అతను చనిపోలేదు..' అన్నాడు, సత్యం కూర్చోకుండానే.

'ఎలా తెలుసు మీకు' ఆశ్చర్యపోతూ అడిగాడు సబ్‌యిన్స్‌పెక్టర్.

'నాకు తెలుసు. అతను బతికే వున్నాడు' అన్నాడు సత్యం వున్మాదిలా.

'అదే చెప్పు.. ఆ సంగతి మీకెలా తెలుసు!' వత్తివత్తి అడిగాడతను.

'నన్ను నమ్మండి— అతన్ని పరీక్ష చేయండి. కావాలంటే '

'అదేనయ్యా.. డొంకతిరుగుడు మాటలు చెప్పక అతను మీకెలా తెలుసో చెప్పండి'

'పార్కులో అతను పడిపోయినప్పుడు నేను చూశాను'

'యిలా రండి. నాతో ' అన్నాడతను.

లోపల ఒక గదిలోకి తీసికెళ్ళాడు. గదిలో ఒక మూల బల్లమీద శవం వుంది. గుడ్డ తీసి 'యితన్నేనా మీరు చూసింది' అన్నాడు.

సత్యం పరీక్షగా చూశాడు. 'యితనే' అన్నాడు సంతోషంగా.

'యితనే.. యితని పేరు శిఖామణి.. స్మగ్లరు. యితనికి ఫిట్సు.. అలాగని కార్డు మీద రాసి వుంది.' గబగబా అనేశాడు. అని బిత్తరపోయాడు.. ఏదో కడుపులో ఎగదన్నినట్లు రికార్డులా ఆపేశాడు.

'ఏం కార్డు' అన్నాడు యస్. ఐ.

'అతని జేబులో పర్సులో కార్డుంది. యితని పేరు శిఖామణి.'

యస్. ఐ. గది కప్పు ఎగిరేటట్లు నవ్వేడు.

'యితని పేరు శిఖామణి కాదు.. మాకెవ్వరు తెలుసా మీకు?.. యితను రహీమ్.. పిక్ పాకెట్.. దొంగ. బతికి మాకు దొరకలేదు. చనిపోయి దొరికాడు. పర్సు అతని జేబులో లేదే' అన్నాడతను.

'నా దగ్గరే వుంది.. యిదే'.. గబగబా తీశాడు జేబులోంచి సత్యం.

'రహీమ్ జేబులోది తీసి కెళ్ళారన్న మాట! నాతో రండి' అన్నాడు నవ్వుతూ..

సత్యం నీరు కారిపోయాడు.

యిద్దరు పోలీసులు చెరి ఒక రెక్క పట్టుకున్నారు సత్యం.. అప్పుడుగాని మైకం వదలలేదు సత్యానికి..

యస్. ఐ. నవ్వుతున్నాడు.

సీత కళ్ళముందు మెదిలింది సత్యానికి.

పోలీసులతో వెళ్తున్న సత్యానికి.. చని పోయిన తల్లిదండ్రులు జ్ఞాపకమొచ్చారు.. అత్తామామా.. బెజవాడ.. ప్రవేటు కంపెనీ. జ్ఞాపకమొచ్చాయి.

కళ్ళలో నీళ్ళు తిరిగినై.. "ఛీ! మంచికి పోయినవాడ్ని!!" అనుకున్నాడు కళ్ళు తుడుచుకుంటూ... ●

